క్లుప్తంగా

కౌలు కార్డులతో రుణాలు



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: ప్రభుత్వం అందించే కౌలుదారు కార్డులతో బ్యాంకుల్లో రుణాలను పొందవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. పిఠాపురం మండలం జల్లూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కంద్రాడలో రైతులు రోడ్డుపై ఆర పెడుతున్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. దాళ్వా ఊడ్పులు 30వ తేదీకి పూర్తి చేయాలన్నారు. రైతులు ఆకుమడులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఏడీ స్వాతి, వీఓఏలు, రైతుల పాల్గొన్నారు.

నేటి నుంచి రైల్వే ఉద్యోగుల సంఘం ఎన్నికలు

సామర్లకోట: రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు బుధ, గురువారాల్లో నిర్వహిస్తున్నట్టు రైల్వే స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ తెలిపారు. సామర్లకోటలో రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, రైల్వే మజ్దూర్ యూనియన్లకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సామర్లకోట రైల్వే పరిధిలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు స్థానిక సీనియర్ సెక్షన్ ఇంజినీర్, పీవే కార్యాలయం వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. రైల్వేలోని రెండు యూనియన్లకు చెందిన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైల్వేలో పనిచేసే అనేక మంది ఉద్యోగులు, కార్మికులు రెండు యూనియన్లలోను సభ్యత్వాలు కలిగి ఉండడంతో ఎవరికి వారే విజయం సాధిస్తామనే ధీమాతో ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన



మహిళా చట్టాలపై టీటీడీసీ నుంచి నిర్వహించిన అవగాహన ర్యాలీ

సామర్లకోట: బాలికలు, మహిళలు వారి కోసం ఉన్న మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జాబ్ మేనేజరు కిరణ్, హెడ్ కానిస్టేబుల్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రం (టీటీడీసీ)లో ఇంగ్లిషు స్పీకింగ్ కోర్సు, కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు అనేక చట్టాలను అమలు లోనికి తీసుకువచ్చిందన్నారు. బాలికలకు విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల నిషేధం, వరకట్న నిషేధం, గృహహింస, ఆకతాయిల వేధింపుల నుంచి రక్షణ పొందే విధానంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు టీటీడీసీ నుంచి ర్యాలీ నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న చంద్రశేఖర్

పెద్దాపురం: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర థిమ్మాటిక్ లీడ్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని జి.రాగంపేటలో మంగళవారం 23 జిల్లాల ఎన్‌పీఎం దుకాణాల యజమానులకు మంగళవారం శిక్షణ తరగతులు ముగిశాయి. పెద్దాపురం ప్రతినిధి ఎలియాజర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను మరింతగా ప్రోత్సహించాలన్నారు. ఎలియాజర్ మాట్లాడుతూ ప్రకృతి సాగు వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. ఏటీఎం, అగ్రిడ్ మోడల్స్ చూపించి పలు మెళకువలను తెలిపారు. అనంతరం ఆయా దుకాణ యజమానులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుంగా శేఖర్, శిక్షణ ప్రతినిధి శివచక్రం, 23 జిల్లాల ఎన్‌పీఎం షాపు యజమానులు పాల్గొన్నారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాసుపత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418

సేంద్రియ సాగుపై ఆసక్తి

- స్వయంగా ఎరువులు తయారు చేసుకుంటున్న రైతులు
- సాగు పెట్టుబడి తగ్గించుకునే యత్నం
- నియోజకవర్గంలో సుమారు 450 ఎకరాలలో సాగు

కొత్తపల్లి: సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. రసాయనిక ఎరువుల వల్ల కలిగే అనర్థాలను గుర్తించిన కొందరు రైతులు భూసారం పెంపుపై దృష్టి సారిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే దిశగా అడుగులు వేస్తున్నారు. సాగులో సేంద్రియ ఎరువులనే వాడాలని వ్యవసాయశాఖ అధికారుల సూచనలు మేరకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు పశువుల పేడ, మూత్రం, చెరువులలోని పూడిక మట్టిని పొలాలకు తరలిస్తున్నారు. మరి కొంత మంది పశువులు పేడను ఇతర రైతుల నుంచి కొనుగోలు చేసి పొలాల్లో వేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు 450 ఎకరాలలో రైతులు సేంద్రియ సాగు చేస్తున్నారు. గొల్లప్రోలులో 200 ఎకరాలు, పిఠాపురంలో 180 ఎకరాలు, కొత్తపల్లిలో 70 ఎకరాలలో సాగు చేస్తున్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలో చేబ్రోలు, కొత్తపల్లి, గొల్లప్రోలు, గోర్స, వాకతిప్పతో పాటు అనేక గ్రామాల్లో అనేక మంది రైతులు సేంద్రియ విధానంలో వ్యవసాయం చేస్తున్నారు. తరచూ రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గి పైర్లకు చీడ పీడలు సోకి ఉత్పత్తి తగ్గిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రైతులు చెబుతున్నారు.



సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్న మహిళా రైతులు



సేంద్రియ ఎరువులు తయారు చేసి డ్రమ్ములు, బోటిళ్లలో భద్రపరిచిన దృశ్యం

రైతులకు మేలు

సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల రైతులకు మేలు జరుగుతుంది. పశువులు పేడ, మూత్రం, పూడిక మట్టిని వేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన పంట ఉత్పత్తి లభిస్తుంది. భూమిలో తేమ శాతం ఎక్కువ రోజులు ఉండి పంటలు ఎండి పోకుండా దోహదపడతాయి. సేంద్రియ ఎరువుల వాడిన పంట పొలాల్లో చీడపీడలు, తెగుళ్ల ఆశించవు. పశువుల పేడలో నత్రజని, భాస్వరం, జింకు, మెగ్నీషియం, ఐరన్, పొటాష్, బోరాన్ లాంటి సూక్ష్మ పోషకాలు లభించడంతో పైర్లు ఏపుగా పెరిగి అధిక దిగుబడిని ఇస్తాయి. ఇది గుర్తించిన కొంత మంది రైతులు సేంద్రియ వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారు.



వాకతిప్పలో సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్న రైతు

అధిక దిగుబడి



ప్రతి ఒక్క రైతూ సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ ఎరువులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు. అందుకోసమే రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మండలంలో సుమారుగా 200 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయం రైతులు చేస్తున్నారు.

– సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి, గొల్లప్రోలు

తగ్గుతున్న పెట్టుబడి



సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటను ప్రభుత్వం, మిల్లర్లు కొనుగోలు చేయాలి. ఈ విధంగా చేయడంతో ఎక్కువ శాతం మంది రైతులు ఆసక్తి చూపుతారు. ఈ సేంద్రియ ఎరువును తయారీకి గోవు పేడ, మూత్రం, శనగపిండి, బెల్లంతో తయారు చేయవచ్చు. రైతుకు పెట్టుబడి చాలా వరకూ తగ్గుతుంది.

– ఐ.సుబ్రహ్మణ్యం, రైతు వాకతిప్ప

దివ్యాంగులలో ప్రతిభను గుర్తించాలి

- ఎంపీడీఓ హిమామహేశ్వరి
- ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

సామర్లకోట: దివ్యాంగులలో ప్రతిభను గుర్తించడానికి తల్లిదండ్రులు యత్నించాలని ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులకు విద్య నేర్పడం, ఫిజియో థెరపీ చేయించడం, వారి భవిత బాగు కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మండల పరిధిలో 230 దివ్యాంగ చిన్నారులను అధికారులు గుర్తించారని, ప్రతి ఒక్కరూ వారి పిల్లలను భవిత కేంద్రాలను పంపి సామాన్య విద్యార్థులుగా తీర్చిదిద్దు కోవడానికి ప్రయత్నించా లన్నారు. ఎంఈఓ-2 పి పుల్లయ్య అధ్యక్షత సాగిన కార్యక్రమంలో ఎంఈఓ1 వై.శివరామకృష్ణయ్య మాట్లాడుతూ మేనరిక వివాహాలతో పాటు గర్భిణులు పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల పలు లోపాలు ఉన్న పిల్లలు పుడతారన్నారు. దివ్యాంగ చిన్నారులను భవిత కేంద్రానికి తీసుకు రావడానికి చిన్నారులకు రవాణా ఖర్చులుగా రూ.300, తల్లిదండ్రులకు రూ.300 ఆర్థిక సాయం అందజేస్తారన్నారు. విద్యార్థులచే కేక్ కట్ చేయించారు. లయన్స్ క్లబ్ భోజన ఏర్పాట్లు చేసింది. క్లబ్ ప్రతినిధులు కర్రి ఆదినారాయణ, బదుగు బాబి, హెచ్‌ఎంలు తోటకూర సాయిరామకృష్ణ, మీనామాధురి, జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, భవిత కేంద్రం టీచర్లు అనిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. దివ్యాంగ ఉపాధ్యాయుడు (అంధుడు) శివను, ఎంపీడీఓను సత్కరించారు.



సామర్లకోటలో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంపీడీఓ, ఎంఈఓ



పీడీ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న శాంతివర్ధన విద్యార్థులు

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

కొత్తపల్లి: గొల్లప్రోలులో ఉన్న భవిత సెంటర్‌లో మంగళవారం ప్రపంచ వికలాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో స్వప్న హాజరయ్యారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. వికలాంగత్వం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మేధోశక్తి ఎక్కువగా ఉంటుందని వీళ్లని ప్రోత్సహిస్తే జీవితంలో అనేక విజయలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్, స్పెషల్ ఎడ్యుకేటర్ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పెద్దాపురం: ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినట్టు ఆ పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీల్లో శాంతివర్ధన పాఠశాల నుంచి 43 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 29 మంది ఆయా విభాగాల్లో ప్రతిభ కనపర్చారన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో 28 మంది, ద్వితీయ స్థానంలో 20 మంది, తృతీయ స్థానంలో 15 మంది వెరసి 29 మంది ప్రతిభ కనపర్చినట్లు వీరబాబు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల వేడుకల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు, జిల్లా పరిషత్ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు విద్యార్థులకు బహుమతులు అందజేసినట్టు తెలిపారు.

కాజ్‌వే పనులు ప్రారంభం

సామర్లకోట: మండల పరిధిలోని వీకే రాయపురం ఏలేరు కాలువలో కాజ్‌వే పనులు ప్రారంభించారు. గత నెల ఐదో తేదీన 'రైతులను పట్టించుకోని అధికారులు, శిథిలమైన కాజ్‌వే' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి కలెక్టరు స్పందించారు. కాజ్‌వే తాత్కాలిక మరమ్మతులకు జిల్లా కలెక్టర్ రూ.మూడు లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వర రావు ఆధ్వర్యంలో రైతు సంఘ నాయకులు కాజ్‌వే పనులు ప్రారంభించారు. ఆగస్టు నుంచి కురిసిన భారీ వర్షాలకు ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహించడంతో కాజ్‌వే శిథిలమైంది. వీకే రాయపురం, బోయనపూడి గ్రామాలు గోదావరి కాలువ ఆవలి వైపు ఉన్నాయి. ఆయా గ్రామాల రైతుల పొలాలు ఏలేరు కాలువ ఆవలివైపు ఉన్నాయి. పొలాల్లోనికి ఎడ్ల బళ్లు ట్రాక్టర్లు వెళ్లేలా ఏలేరు కాలువలో కాజ్‌వేను ఏర్పాటు చేశారు. తరుచూ ఏలేరు కాలువ ఉధృతితో కాజ్‌వే కోతకు గురి అవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఏలేరు కాలువపై శాశ్వత పరిష్కారంగా వంతెన నిర్మించాలని రైతులు కోరుతున్నారు. కాజ్‌వే మరమ్మతులను రైతు సంఘ అధ్యక్షుడు కుర్రా శ్రీను, మాజీ సర్పంచ్ కుర్రా నారాయణస్వామి పర్యవేక్షిస్తున్నారు.

సాక్షి ఇంపాక్ట్



ఏలేరు కాలువలో శిథిలమైన కాజ్‌వే వద్ద సాగుతున్న పనులు

పంచారామ క్షేత్రంలో మార్గశిర పూజలు





పంచారామ క్షేత్రంలో మార్గశిర మాస పూజలు అందుకున్న స్వామి వారు, బాలాత్రిపుర సుందరి అమ్మవారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వర స్వామి ఆలయంలో ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో మంగళవారం మార్గశిర మాస ప్రారంభ పూజలు చేశారు. కార్తిక మాసం ముగియడంతో స్వామి, అమ్మవార్లకు అలంకరించిన జటాజూటం, బంగారు కిరీటాలను ఆలయ పండితులు పూజల అనంతరం తీసి బ్యాంకు లాకర్‌లో భద్రపరిచారు. స్వామివారికి పిఠాపురం మహారాజా గోత్రనామాలతో అభిషేకాలు, పూజలు చేశారు. అలాగే అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. కార్తిక మాసంలో కిటకిటలాడిన ఆలయం మంగళవారం వెలవెలబోయింది.

ఆదాయ వివరాలేవీ?

కార్తిక మాసం ముగిసిన వెంటనే పంచారామ క్షేత్రానికి వచ్చిన ఆదాయాన్ని వెల్లడించడం పరిపాటి. కానీ ఈ ఏడాది నేటికీ ఏ ప్రకటనా విడుదల చేయలేదు. ఏటా ఆలయంలో స్వామి వారి జటాజూటం అలంకరణ సందర్భంగా అమావాస్య వరకు వచ్చిన ఆదాయాన్ని ప్రకటించేవారు. అమావాస్య రోజున కోటి దీపోత్సవం, జాటాజుటం అలంకరణ సందర్భంగా భక్తులకు పూర్తిగా ఉచిత దర్శనం ఉండేది. దాంతో ఏటా అమావాస్య రోజు వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రకటించేవారు. దీనిపై ఈఓ నీలకంఠంను వివరణ కోరగా హుండీల లెక్కింపు సమయంతో మొత్తం ఆదాయం తెలియజేస్తామని వివరించారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కొత్తపల్లి: కాకినాడలో ఉన్న ఎంఎస్ఎన్‌సీ ఎయిడెడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్ప్స్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గొల్లప్రోలు మండల చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. పోటీల్లో 'చెత్త నుంచి సంపద' అనే విభాగంలో కోడిగుడ్ల చెత్త నుంచి ఎరువును తయారు చేయడం అనే ప్రాజెక్టు ప్రదర్శించారు. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న అభిలేష్, సాయి తేజలకు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ ప్రాజెక్టుకు గైడ్‌గా పిల్లి గోవిందరాజు వ్యవహరించారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌వినిల్ అందించారు. ప్రతిభ కనబరిచిన విదార్థులను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపలి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

ఖాతా సిద్ధం.. డబ్బులు వెయ్యండి!

- తపాలా అకౌంట్లు ప్రారంభించిన మహిళలు
- కూటమి నేతల ప్రచారంతో విశేష స్పందన
- కార్యాలయాల వద్ద చేంతాడంత క్యూలు
- నగదు బదిలీపై స్పష్టత లేని అధికారులు

బాలాజీచెరువు: ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలలో ప్రతి రూపాయి లబ్ధిదారుడి ఖాతాలో డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్సాక్షన్) విధానంలో జరుగుతుంది. ప్రభుత్వం నుంచి మంజురయ్యే ఏ సంక్షేమ పథకమైన లబ్ధిదారులకు నేరుగా అందాలంటే బ్యాంక్ ఖాతా బతికి ఉండాలి. కొందరికి రెండు, మూడు ఖాతాలు ఉండి వాటిలో వినియోగంలో లేకపోవడం పలు సమస్యలకు దారితీస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనినే గుర్తించి అర్హులకు సంక్షేమ పథకాలు చేరవేయడానికి ప్రతి బ్యాంక్ ఖాతాను సరిగా పనిచేసేలా చూడాలని భావిస్తోంది. వీలైనంత డిజిటల్ లావాదేవీలు జరిగేలా ప్రోత్సహించింది. దీంతో ప్రతిపైసాకు లెక్క ఉంటుందనేది ప్రధాన ఉద్దేశం. అలా జరిగినప్పుడే 18 ఏళ్ల నిండిన లబ్ధిదారుల ఖాతాలకు నవశకం బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో ప్రభుత్వం విడుదలచేసే సంక్షేమ నిధులు కచ్చితంగా అందుతాయనే భావనతో ప్రభుత్వం ఉంది. అయితే ఇటీవలే తపాలా కార్యాలయాలకు ఎన్నడు లేనంతగా రద్దీ ఏర్పడుతోంది. ముఖ్యంగా గత నెల రోజుల నుంచి మహిళలతో ఆయా కార్యాలయాలు నిండిపోతున్నాయి. దీనికి గల కారణం ఏమిటా అని ఆరా తీస్తే 18 ఏళ్ల పైబడిన మహిళందరికీ వ్యక్తిగత ఖాతాల్లో సీఎం చంద్రబాబు రూ.1500 జమ చేస్తారన్న విస్తృత ప్రచారంతో మహిళలు పోస్టాఫీసు వద్దకు పరుగులు తీస్తున్నారు. మొదట్లో అందరూ తేలిగ్గా తీసుకున్నా క్రమేణా ఖాతా తీసుకోకపోతే డబ్బులు రావేమోనన్న భయంతో ప్రతి మహిళా ఖాతా తీసుకోవడానికి పోస్టాఫీసుకు క్యూ కడుతున్నారు.



ఖాతా ప్రారంభానికి పోస్టాఫీసు వద్ద ప్రజల రద్దీ

సూపర్ సిక్స్ పథకాలంటూ..

టీడీపీ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తామంటూ కూటమి నేతలు పదేపదే చెబుతున్నారు. ఇందులో భాగంగా 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళ ఖాతాలో రూ.1500 జమ చేస్తారన్న ప్రచారాన్ని కూటమి నేతలు జనంలోకి తీసుకు వెళ్లారు. దీంతో మహిళలు ఆయా ఖాతాలు తెరిచేందుకు ఆతృతగా వెళ్తున్నారు.

నగదు ఐపీపీబీ ఖాతా కోసం

నగదు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా కోసం మహిళలు తపాలా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఐపీపీబీ(ఇండియన్ పోస్ట్‌పేమెంట్ బ్యాంక్)ఖాతాలో జమ అవుతాయి. ఇందులో ఖాతా తెరచినంత మాత్రాన లాభం లేదు. ఆధార్ లింక్ అయి సీడింగ్ కలిగి ఉండాలి.

బ్యాంకర్స్ సీడింగ్ చేయడం లేదనే ఆరోపణలు..

బ్యాంకర్లు ఖాతాలకు ఆధార్ లింక్ చేస్తున్నా సీడింగ్ చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే మహిళలు తపాలాశాఖ ఇచ్చే ఐపీబీఏ ఖాతాలు తెరచేందుకు తరలివస్తున్నారు. ఇటీవలే బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కానివారి జాబితా సచివాలయాల వారీగా విడుదల చేయగా ఒకొక్క సచివాలయం పరిధిలో 200 నుంచి 300 వరకూ అనుసంధానం కానివి ఉన్నాయి.

ఐపీపీబీ ఖాతాలకు స్పందన



ప్రతి పోస్టాఫీసులో ఐపీబీబీ ఖాతా రూ.200 చెల్లిచే వారి పేరున ప్రారంభిస్తున్నాం. మహిళలే తమకు కావాలని ఖాతాలు ఒపెన్ చేసుకుంటున్నారు. అవసరమైన వారికి ఖాతాలు ప్రారంభిస్తున్నాము. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) మ్యాపింగ్‌లో ఆధార్ అనుసంధానం లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని నేపథ్యంలో పోస్టల్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది.

– సీహెచ్ శ్రీనివాసరావు, పోస్టల్ సూపరింటెంట్, కాకినాడ

ఆధార్ సీడింగ్ తప్పనిసరి



ప్రతి సచివాలయం పరిధిలో వందల సంఖ్యలో ఖాతాలు వినియోగంలో లేనట్టుగా గుర్తించాం. కొందరికి రెండు, మూడు ఖాతాలు ఉండి వాటిలో ఏదో ఒక ఖాతా మాత్రమే వినియోగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేటప్పుడు వినియోగంలో లేని ఖాతా నంబర్ ఇవ్వడం సమస్యగా మారింది. ప్రతి లబ్ధిదారుడు ఉన్న ఖాతాను సద్వినియోగం చేసుకోవాలి, లేకపోతే మూసివేయాలి.

– చందాల శ్రీ వెంకట ప్రసాద్, ఎల్‌డీఎం కాకినాడ

ఉన్నతాధికారుల స్పందన ఏదీ..

మహిళలకు రూ.1500 చొప్పున ఖాతాల్లో జమపై ఉన్నత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు ఏ చేయ్యాలి? ఖాతాలు లేకపోతే ఏ బ్యాంక్ అయినా ఫర్వాలేదా? లేకపోతే పోస్టాఫీసుఖాతా తప్పనిసరిగా ఉండాలా? అన్న దానిపై స్పష్టత రావల్సి ఉంది.